
సాక్షి
అనంతపురం

శుక్రవారం । 13 । అక్టోబర్ । 2023



చీనీ టన్ను రూ.24 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం టన్ను చీనీకాయలు గరిష్టంగా రూ.24 వేలు పలికాయి.



కిలో టమాటా రూ.10

అనంతపురం శివారు కక్కలపల్లి మండీలో గురువారం కిలో టమాట గరిష్టంగా రూ.10, కనిష్టంగా రూ.3.50, సరాసరిన రూ.6.50 ప్రకారం పలికాయి.

గరిష్టం/కనిష్టం
37.9°/ 22.3°

జిల్లా అంతటా గురువారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై అక్కడక్కడా తేలికపాటి వర్షం కురిసింది.

న్యూస్‌రీల్

'రైతు భరోసా' దరఖాస్తుకు 15 వరకూ అవకాశం



అనంతపురం అగ్రికల్చర్: వైఎస్సార్ రైతు భరోసా–పీఎం కిసాన్ కింద ఏటా రూ.13,500 లబ్ధి పొందడానికి కొత్త రైతులు ఎవరైనా ఉంటే ఈనెల 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయశాఖ వర్గాలు గురువారం తెలిపాయి. 2019 అక్టోబర్ 15 నుంచి ఈ పథకం అమలులో ఉందన్నారు. గత నాలుగేళ్లుగా ఏడాదికి మూడు విడతలుగా పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ భరోసా పొందని అర్హత కలిగిన కొత్త రైతులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. భూ యజమానులు, అటవీ భూమి సాగుదారులు, కౌలు రైతులు తమ భూమి పత్రాలు, పంట సాగు హక్కు పత్రాలు, ఆధార్ కార్డుతో ఆర్‌బీకేలో వ్యవసాయశాఖ సహాయకులను సంప్రదించాలన్నారు. ఈనెల 15లోపు దరఖాస్తు చేసుకుంటే వచ్చే నెల విడుదల చేయనున్న వైఎస్సార్ రైతుభరోసా లబ్ధి పొందవచ్చని తెలిపారు.

టీచర్ల శిక్షణ వాయిదా



అనంతపురం ఎడ్యుకేషన్: ఎస్జీ టీచర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు ఈనెల 16 నుంచి జరగాల్సిన రెండో విడత ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్‌ఎల్‌ఎన్) శిక్షణ తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ మేరకు సమగ్రశిక్ష ఎస్పీడీ శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని ప్రతి మండలం నుంచి ఎంపిక చేసిన ముగ్గురు ఎస్జీ టీచర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు అనంతపురం నగర శివారులోని ఇంజినీరింగ్ కళాశాలలో శిక్షణ జరుగుతోంది. ఆరు రోజుల పాటు వసతితో కూడిన శిక్షణ ఉంటుంది. తొలి విడత ఈనెల 9న ప్రారంభమైంది. రేపటి (శనివారం)తో ముగుస్తుంది. 16 నుంచి 22 వరకు జరగాల్సిన రెండో విడత శిక్షణ వాయిదా వేశారు. తేదీని త్వరలో వెల్లడిస్తారని, మూడోవిడత మాత్రం షెడ్యూలు ప్రకారం ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజు తెలిపారు.

షీ టీం అండ.. ధైర్యం నిండా!



బాలికలతో మాట్లాడుతున్న మహిళా పోలీసులు

అనంతపురం క్రైం: బాలికలకు భరోసా ఇచ్చేందుకు షీ టీంలు రంగంలోకి దిగాయి. నగరంలో రద్దీ ప్రాంతాలు, కళాశాలలు, పాఠశాలల వద్ద మఫ్టీలో వీరు విధులు నిర్వహిస్తారు. గురువారం స్థానిక ఆర్ట్స్ కళాశాల వద్ద నలుగురు ఆకతాయిలను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని నారాయణ, శ్రీ చైతన్య కళాశాలల వద్ద సాయంత్రం సమయంలో ఆకతాయిలు విద్యార్థినులను ఇబ్బంది పెడుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి మందలించి పంపారు. మరోమారు పట్టుబడితే కేసులు నమోదు చేసి రిమాండుకు పంపుతామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా ఆకతాయిలు, ఈవ్ టీజర్లతో ఇబ్బంది పడుతుంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని యువతులు, విద్యార్థినులకు సూచించారు.

ఎన్నాళ్లో వేచిన ఉదయం

- పండుగ వాతావరణంలో సామూహిక గృహ ప్రవేశాలు
- జగనన్న లే అవుట్లలో సందడి
- ఆనంద సాగరంలో మునిగిన అక్కచెల్లెమ్మలు
- సీఎం జగన్‌కు జేజేలు



అనంతపురం రూరల్ మండలం కందుకూరు జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారుల ఆనందోత్సాహం

నాడు: వారంతా నిరుపేదలు. రెక్కాడితే గాని డొక్కాడని జీవితాలు. సొంతిల్లు నిర్మించుకోవాలనేది వారి కల. టీడీపీ హయాంలో వారి గోడు వినలేదు సరికదా... ఇచ్చేది లేదంటూ తెగేసి చెప్పారు. మా వాళ్లకే అన్నీ అంటూ అనుయాయులకే కట్టబెట్టేసుకున్నారు.

నేడు: పేదలకు నేనున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. అధికారంలోకి రాగానే ప్రతిష్టాత్మకంగా 'నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు' పథకానికి శ్రీకారం చుట్టారు. ఇక నెరవేరదనుకున్న సొంతింటి కలను సాకారం చేశారు. ఇళ్లు కాదు కొత్తగా ఊళ్లనే నిర్మించేశారు.

అనంతపురం టౌన్: కల నిజమైంది. కోవెల పూర్తయింది. ఎన్నాళ్లో వేచిన ఉదయం రానే వచ్చింది. బంధుగణం తరలివచ్చింది.సంతోషం వెల్లివిరిసింది. జిల్లావ్యాప్తంగా జగనన్న లే అవుట్లలో గురువారం సందడి నెలకొంది. ఆడపడుచులు తమ కలల గృహాల్లోకి ఆనందంగా ప్రవేశించారు. ఇళ్లకు తోరణాలు కట్టి, గృహాల ఎదుట రంగవల్లులు తీర్చిదిద్ది అందంగా ముస్తాబు చేశారు.





కళ్యాణదుర్గం మున్సిపాలిటీ గూబనపల్లి లే అవుట్‌లో లబ్ధిదారుతో కలిసి గృహాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్, ప్రవేశాలకు సుందరంగా ముస్తాబైన ఇళ్లు

- కళ్యాణదుర్గం మండలంలోని గూబనపల్లి జగనన్న లే అవుట్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహ ప్రవేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హతే ప్రామాణికంగా అందజేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. సీఎం జగన్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.
- రాయదుర్గం నియోజకవర్గ కేంద్రంలోని గౌడ లే అవుట్‌లో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి లబ్ధిదారులకు ఇళ్ల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం సామూహిక గృహ ప్రవేశాల్లో పాల్గొన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు.
- శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్ర పరిధిలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి లబ్ధిదారులతో కలసి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నివాస స్థలంతో పాటు ఇళ్లు నిర్మించి అందజేశారని కొనియాడారు.

ఆడపడుచుల కళ్లలో ఆనందం



రిబ్బన్ కట్ చేసి సామూహిక గృహ ప్రవేశాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ గౌతమి, ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: జగనన్న ప్రభుత్వంలో ఆడపడుచుల కళ్లలో ఆనందం చూస్తున్నామని కలెక్టర్ గౌతమి, ఎంపీ రంగయ్య, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని సజ్జలదిన్నె గ్రామ సమీపంలో జగనన్న కాలనీల్లో గురువారం సామూహిక గృహ ప్రవేశాలను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. మరోసారి ఆయన్ను సీఎంను చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ కొత్తగా గ్రామాలు, నగరాలను నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఎక్కడా లక్షల ఇళ్లు నిర్మించడం జరగలేదన్నారు. కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 76,169 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వాటిలో ఇప్పటికే 20,345 ఇళ్లల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ మధుసూదన్, హౌసింగ్ పీడీ నరసింహారెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమనాథరెడ్డి, నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ పామిడి వీరాంజినేయులు, సర్పంచ్ నీరజ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, జెడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.





లబ్ధిదారుకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో విప్ కాపు రామచంద్రారెడ్డి



తాడిపత్రిలో సభకు హాజరైన లబ్ధిదారులు

పగలు ఎండ.. సాయంత్రం వాన

- జిల్లాలోని 10 మండలాల్లో వర్షం



అనంతపురం అగ్రికల్చర్: వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పగలంతా భానుడు భగభగ మండుతుండగా, ఉష్ణోగ్రత 39 డిగ్రీల మార్కును చేరుతోంది. అయితే సాయంత్రం వేళ ఆకాశం మేఘావృతమమై అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు జిల్లాలోని 10 మండలాల పరిధిలో 4.6 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఆత్మకూరులో 45.4 మి.మీ, కూడేరు 42 మి.మీ మేర వర్షపాతం నమోదైంది. కాగా శెట్టూరు, కళ్యాణదుర్గం, శింగనమల, గార్లదిన్నె, కుందుర్పి, పామిడి, పెద్దవడుగూరు, అనంతపురం తదితర మండలాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షం కురిసింది. అక్టోబర్ సాధారణ వర్షపాతం100.9 మి.మీ కాగా ప్రస్తుతానికి 6.4 మి.మీ మాత్రమే నమోదైంది.దీంతో రబీలో ప్రధానపంట పప్పుశనగ సాగుకు అంతరాయం ఏర్పడుతోంది. మంచి వర్షం కురిస్తే నల్లరేగడి ప్రాంతాల్లో పంట సాగు జోరందుకునే పరిస్థితి ఉంది. అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 వరకు పప్పుశనగ సాగుకు అనుకూలమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

'నాడు- నేడు' పనులపై నిర్లక్ష్యం

- 26 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు

కళ్యాణదుర్గం/అనంతపురం ఎడ్యుకేషన్: జిల్లాలో 26 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 'మన బడి నాడు- నేడు' పనులపై నిర్లక్ష్యం వహించడంతో నోటీసులు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కార్యాలయం తెలిపింది. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రతి వారం 'మన బడి నాడు- నేడు' పనుల పురోగతిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. అయితే ఈ విషయంపై డి.లలిత (ఎస్.కొండాపురం), టి.పవన్ (కుమ్మర వీధి), ఎం.సాయి కుమార్ (ఒంటిమిద్ది), టి.ఉపేంద్ర (వడ్డేకాలనీ), సతీష్ (కురాకులపల్లి), మహేష్ (ములకనూరు), కె.నరేష్ (కుందుర్పి), వై. యశ్వంత్ కుమార్ (యాటకల్లు), కె.యశ్వంత్ కుమార్ (చిన్నంపల్లి), ఎ.భార్గవి (బచ్చేహళ్లి), బి.మల్లికార్జున (ములకలేడు)లు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వారికి ఉన్నతాధికారులు నోటీసులు జారీ చేశారు. వీరితో పాటు జిల్లాలో మరో 11 మంది సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్రశిక్ష ఏపీసీ నాగరాజు తెలిపారు.

సమయం లేదు రైతన్నా!

- 'ఈకేవైసీ'కి నేడు ఆఖరు

అనంతపురం అగ్రికల్చర్: రైతన్నా... ఇక సమయం లేదు అంటున్నారు వ్యవసాయశాఖ అధికారులు. ఇప్పటికే ఖరీఫ్ ఈ–క్రాప్ (పంట నమోదు) ప్రక్రియ ముగించారు. 100 శాతం పూర్తయినట్లు ప్రకటించారు. అయితే ఈ–క్రాప్ చేసుకున్న రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలి. ఈ–క్రాప్, ఈకేవైసీ, సామాజిక తనిఖీ పూర్తయిన రైతులకే ప్రభుత్వం నుంచి ప్రోత్సాహక రాయితీలు వర్తిస్తాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు అత్యంత పారదర్శకంగా ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా, వైఎస్సార్ పంట రుణాల సున్నావడ్డీ, ఎంఎస్‌పీ అమ్మకాలు లాంటి పథకాలు అమలు చేస్తోంది. అన్నింటికీ ఈ–క్రాప్ నమోదు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ప్రస్తుతానికి ఈ–క్రాప్ వంద శాతం పూర్తి చేశారు. ఖరీఫ్‌లో సాగైన అన్ని రకాల పంటలు కలిపి 3.86 లక్షల హెక్టార్లను 100 శాతం ఈ–క్రాప్‌లో నమోదు చేశారు. మొత్తంగా 2.63 లక్షల మంది ఈ–క్రాప్‌లో నమోదు కాగా.. ఈకేవైసీ మాత్రం 2.43 లక్షల (93 శాతం) మంది చేయించుకున్నారు. 20 వేల మంది పెండింగ్‌లో నిలిచిపోయారు. ఇందుకు ఈనెల 10 చివరి గడువుగా పేర్కొన్నా... పెండింగ్ ఉన్నందున ఈనెల 13 (శుక్రవారం) వరకూ వరకు పొడిగించారు. వ్యవసాయశాఖ అధికారులు, ఆర్‌బీకే సిబ్బంది రాత్రిళ్లు కూడా ఈకేవైసీ ప్రక్రియ కొనసాగిస్తున్నా... ఇంకా కొందరు రైతులు చేయించుకోలేదు. శుక్రవారం సాయంత్రం లోపు ఆర్బీకే అసిసెంట్లను కలిసి పూర్తి చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) నిమిత్తం ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి జాబితాలు పరిశీలించనున్నారు. పొరపాట్లు ఉంటే ఫిర్యాదులు స్వీకరించి ఈనెల 23 లోపు పరిష్కరిస్తారు. ఈనెల 25న ఈ–క్రాప్ తుది ముసాయిదా ప్రభుత్వానికి పంపనున్నట్లు వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి.



ఆత్మకూరు మండలంలో బుధవారం రాత్రి 10గం॥ సమయంలో ఈకేవైసీ చేస్తున్న అధికారులు

రసవత్తరంగా జూడో పోటీలు

కళ్యాణదుర్గం: పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో గురువారం జిల్లాస్థాయికి జూడో బాల బాలికల ఎంపిక పోటీలు రసవత్తరంగా సాగాయి. అనంతపురం జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఆర్డీటీ సంస్థ సహకారంతో జరిగిన పోటీల్లో కళ్యాణదుర్గం, బెళుగుప్ప, వజ్రకరూరు, హనకనహాల్ జూడో క్లబ్ క్రీడాకారులు తలపడ్డారు. ప్రముఖ వ్యాపారవేత్త జయం కార్తీక్, జూడో రాష్ట్ర అసోసియేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాబు, టోర్నమెంట్ కో ఆర్డినేటర్ చల్లా కిరణ్ చౌదరి పోటీలు ప్రారంభించారు. వివిధ కేటగిరీలలో 50 మంది బాలురు, 50 మంది బాలికలు పోటీల్లో పాల్గొన్నారు. సత్తా చాటిన బాల బాలికలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. త్వరలో అనంతపురం ఆర్డీటీ జూడో స్టేడియంలో జరిగే పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కోచ్‌లు రమేష్, మద్దిలేటి, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, సునీత, శ్రీనివాసులు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులు వీరే

బాలికల విభాగం.. : హర్షిత (23 కిలోలు), లక్ష్మీ ప్రసన్న (28 కిలోలు), బబిత (32 కిలోలు), నందిని (36 కిలోలు), అంకిత (40 కిలోలు), గౌతమి (44 కిలోలు), సింధు (48 కిలోలు), శ్రావణి (52 కిలోలు), స్వాతి భాయి (57 కిలోలు), ఇందు (57 ప్లస్)లు ఎంపికయ్యారు.

బాలుర విభాగం..: సందీప్ (25 కిలోలు), చిరంజీవి (30 కిలోలు), గణేష్ నాయక్ (35 కిలోలు), రవితేజ (40 కిలోలు), శీను నాయక్ (45 కిలోలు), సందీప్ (50 కిలోలు), ముసామిల్ (55 కిలోలు), రవీంద్ర (60 కిలోలు), డేవిడ్ (66 కిలోలు), యశ్వంత్ (66 ప్లస్ కిలోలు) ఎంపికయ్యారు.



పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

పాడి రైతులకు రుణాలు

అనంతపురం అర్బన్: 'జగనన్న పాలవెల్లువ' పథకం కింద రైతులకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కలెక్టర్ గౌతమి తెలిపారు. డెయిరీ డెవలప్‌మెంట్, వ్యవసాయం, భూసేకరణ, రీ–సర్వే, తదితర అంశాలపై సీఎస్ కె.జవహర్‌రెడ్డి గురువారం విజయవాడ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుంచి జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'జగనన్న పాలవెల్లువ' కింద జిల్లాలోని యల్లనూరు మండలం దంతలపల్లిలో 56 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వీరిలో 26 మంది డెయిరీకి పాలు పోస్తున్నారన్నారు. ఈ రైతులకు వర్కింగ్ షార్ట్ టర్మ్ రుణాలను అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 15 మందికి రూ.45 వేల చొప్పున షార్ట్ టర్మ్ రుణాలు ఇచ్చామన్నారు. లాంగ్ టర్మ్ రుణాలు తీసుకునేందుకు రైతులు ముందుకు రావడం లేదన్నారు. అర్హులైన రైతులందరికీ రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీఓ అశోక్‌కుమార్‌రెడ్డి, నగర పాలక కమిషనర్ భాగ్యలక్ష్మి, డ్వామా పీడీ వేణుగోపాల్‌రెడ్డి, డీపీఓ ప్రభాకర్‌రావు, జేడీఏ ఉమామహేశ్వరమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైద్య విధాన పరిషత్ నోటిఫికేషన్ రద్దు

అనంతపురం మెడికల్: ఏపీ వైద్య విధాన పరిషత్ పరిధిలోని వివిధ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న 52 పోస్టులకు గత నెల 7న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసినట్లు డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు డీసీహెచ్‌ఎస్ కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. అభ్యర్థులు సమర్పించిన డీడీలను వాపసు చేస్తున్నట్లు తెలిపింది. నూతన నోటిఫికేషన్ త్వరలో విడుదల చేయనున్నట్లు డీసీహెచ్‌ఎస్ పేర్కొన్నారు.

ఓపెన్ అడ్మిషన్ల దరఖాస్తు గడువు పొడిగింపు

అనంతపురం ఎడ్యుకేషన్: సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ద్వారా 2023–24 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగించారు. అపరాధ రుసుం లేకుండా ఈనెల 16 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజు తెలిపారు. రూ. 200 అపరాధ రుసుంతో ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. పదో తరగతిలో చేరేందుకు 14 ఏళ్లు నిండిన వారు, ఇంటర్‌లో చేరేందుకు పదోతరగతి పూర్తయి 15 ఏళ్లు నిండిన వారు అర్హులని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మెహ్రీన్ మెరిసె.. అనసూయ అదిరె

- మాంగళ్య షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవంలో సందడి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



అభిమానులకు కారులో నుంచి అభివాదం చేస్తున్న సినీతారలు

ధర్మవరం అర్బన్: సినీతారలు మెహ్రీన్, అనసూయ ధర్మవరంలో మెరిశారు. వారిని చూసేందుకు అభిమానులు తరలివచ్చారు. సెల్ఫీలు దిగేందుకు యువకులు, మహిళలు పోటీపడ్డారు. పట్టణంలో గురువారం మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మితో పాటు మెహ్రీన్, అనసూయ హాజరయ్యారు. రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలనతో షాపింగ్‌మాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాంగళ్య షాపింగ్‌మాల్ డైరెక్టర్లు కాసం మల్లికార్జున్, కాసం నమశ్శివాయ, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుట్లూరు అరుణ మాట్లాడుతూ అతి తక్కువ ధరకే నాణ్యమైన వస్త్రాలు ఇవ్వడం తమ ప్రత్యేకత అన్నారు. పట్టణంలో బ్రాంచ్ ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పట్టువస్త్రాలకు పుట్టినిల్లైన ధర్మవరంలో ఏర్పాటైన మాంగళ్య షాపింగ్ మాల్‌ను ప్రజలు ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన చేతుల మీదుగా కేకు కట్ చేయించారు. కార్యక్రమంలో షాపింగ్‌మాల్ నిర్వాహకులు కార్తీక్, అరుణ్, మూర్తి, వరుణ్, విశాల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

డ్రిప్పు దొంగల అరెస్ట్



నిందితులను అరెస్ట్ చూపుతున్న పోలీసులు

నార్పల: మండలంలోని పలు గ్రామాల్లో కొన్ని నెలలుగా డ్రిప్ పరికరాలను అపహరించుకెళు తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి గురువారం వెల్లడించారు. పట్టుబడిన వారిలో నార్పల నివాసి నాగరాజు, బీకేఎస్ మండలం చెన్నం పల్లికి చెందిన బయన్న ఉన్నారు. వీరిద్దరూ గురువారం ఉదయం 97 కట్టల డ్రిప్ పైపులను అపహరించి, ఆటోలో తరలిస్తుండగా నార్పల క్రాస్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఆటోతో పాటు ఓ ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి, పైపు లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఇనుప చువ్వ గుచ్చుకుని బాలికకు గాయాలు



చికిత్స అనంతరం తల్లి చెంత చేరిన బాలిక

అనంతపురం క్రైం: ఇనుప చువ్వ గుచ్చుకుని ఓ బాలిక గాయపడింది. వివరాలు.. అనంత పురంలోని ముత్యాలమ్మ కాలనీలో నివాస ముంటున్న అలియా కుమార్తె అంజుమ్‌తాజ్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతోంది. గురువారం సాయంత్రం పాఠ శాల వదిలిన తర్వాత ఇంటికి చేరుకున్న ఆ బాలిక గేటుకు తాళం వేసి ఉండడంతో ఎక్కి లోపలకు వెళ్లే ప్రయత్నం చేసింది. ఆ సమయం లో ప్రమాదవశాత్తు గేటు ఇనుప చువ్వలు గొం తుకు గుచ్చుకుని గాయపడింది. గమనించిన స్థానికులు వెంటనే బాలికను సర్వజనాస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. విషయం తెలు సుకున్న తల్లి పని ప్రాంతం నుంచి నేరుగా ఆస్పత్రికి చేరుకుంది. బాలిక పరిస్థితి మెరుగ్గానే ఉందని వైద్యులు తెలిపారు. విషయం తెలుసు కున్న అనంతపురం మూడో పట్టణ పోలీసులు అక్కడుకు చేరుకుని పరిశీలించారు.

‘రవాణా’ సమస్యలకు చెక్

- పెండింగ్‌లో ఉన్న ఆర్‌సీ, డీఎల్ కార్డుల పంపిణీ



శాశ్వత పరిష్కారం చూపిన ప్రభుత్వం

అనంతపురం సెంట్రల్: రవాణాశాఖలో దీర్ఘకాలికం గా నెలకొన్న డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ కార్డుల జారీ సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిం ది. ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న కార్డుల జారీ ప్రక్రియను జిల్లా రవాణాశాఖ అధికారులు వేగవం తం చేశారు. వాటిని ముద్రించి వాహనదారుల ఇళ్లకు పోస్టు చేస్తున్నారు.

కార్డు లేకపోతే భారీ జరిమానాలు

వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్, వాహ నాలకు ఆర్‌సీ తప్పనిసరి. ఈ రెండు లేకపోతే సదరు వాహనదారులకు భారీగా జరిమానా విధి స్తారు. దీంతో ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొం దుతున్నారు. వాహనాల రికార్డులు పక్కాగా ఉంచు కుంటున్నారు. అయితే ఏడాదిగా ఈ కార్డుల పం పిణీ ఆగిపోయింది. కార్డులు సరఫరా కాకపోవడం తో ఈ ప్రక్రియ నిలిచి పోయింది. రాష్ట్ర స్థాయిలో టెండరు గడువు ముగియడంతోనే ఈ సమస్య నెల కొంది. జిల్లా వ్యాప్తంగా 43వేల ఆర్‌సీ కార్డులు, 32 వేల డ్రైవింగ్ లైసెన్స్‌లు జారీ నిలిచిపోవడంతో వాహనదారులు బెంబేలెత్తిపోయారు.

శాశ్వత పరిష్కారం చూపిన ప్రభుత్వం

వాహనదారుల ఇబ్బందులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. పెండిం గ్‌లో ఉన్న కార్డులు జారీకి ఆమోదం తెలిపింది. దీం తో తొలి విడతలో 18వేల డ్రైవింగ్ లైసెన్సులు, 20వేల ఆర్‌సీ కార్డులు జిల్లాకు చేరుకున్నాయి. దీం తో గత కొద్దిరోజులుగా రవాణాశాఖ కార్యాలయం లో ప్రింటింగ్ ప్రక్రియ మొదలైంది. ఇప్పటి వరకూ 12,300 డ్రైవింగ్ లైసెన్స్ కార్డులు, 9,500 ఆర్ సీలను ప్రింట్ చేసి వాహనదారుల చిరునామాలకు పోస్టు చేశారు.

కార్డుల జారీ కొనసాగుతోంది



దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డ్రైవింగ్ లైసె న్సులు, ఆర్‌సీ కార్డుల సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. త్వరలో ప్రతి ఒక్కరికీ కార్డులు నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా అందజేయనున్నాం. ఈ విషయంగా ఎవరూ ఆందోళన చెందరాదు.

– వీర్రాజు, ఉపరవాణా కమిషనర్

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వీడండి

- ఎంపీ తలారి రంగయ్య.



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

పెద్దవడుగూరు: విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వీడాలని సచివాలయ ఉద్యోగులకు ఎంపీ తలారి రంగయ్య సూచించారు. గురువారం ఉదయం ఆయన పెద్దవడుగూరు మండలం బుర్నాకుం టలోని గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. రికా ర్డులు పరిశీలించారు. సెలవులో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో ఫోన్లో మాట్లాడారు. అనంతరం ఉద్యోగులతో మాట్లాడుతూ.. విధులను నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఫిర్యాదులు అందరాదన్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను నిరీ ర్యం చేస్తూ విధులకు డుమ్మా కొడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రేషన్ బియ్యం పట్టివేత



స్వాధీనం చేసుకున్న బియ్యం బస్తాలను చూపుతున్న విజిలెన్స్ అధికారులు

యాడికి: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ ఎస్ఐ శేషగిరి, ఏఈఈ రవీంద్రనాథ్ తెలిపారు. వివరాలను వారు గురువారం వెల్లడించారు. అందిన ముందస్తు సమాచారంతో గురువారం ఉదయం యాడికి మం డలం చందన గ్రామం వద్ద వాహన తనిఖీలు చేప ట్టారు. ఆ సమయంలో యాడికి నుంచి నంద్యాల జిల్లా ప్యాపిలి వైపుగా వెళుతున్న బొలెరో వాహ నాన్ని ఆపి పరిశీలించగా 82 బస్తాల్లో 45 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లుగా వెలుగు చూసింది. వాహనాన్ని సీజ్ చేసి, బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సీఎస్‌డీటీ సూర్యనా రాయణకు అప్పగించారు. అనంతరం విజిలెన్స్ అధికారుల ఫిర్యాదు మేరకు బొలెరో డ్రైవర్ శివకు మార్, బియ్యం తరలింపుదారు కృష్ణకుమార్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

136 బ్యాగుల బియ్యం స్వాధీనం

శింగనమల: నార్పల, శింగనమల మండలాల్లో గురువారం విజిలెన్స్ అధికారులు చేపట్టిన తని ఖీల్లో 136 బస్తాల రేషన్ బియ్యం పట్టుబడింది. నార్పలలో నివాసముంటున్న నాగమణి వద్ద 103 బస్తాల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ సీఐ సాయిప్ర సాద్, కుళ్లాయిరెడ్డి, సీఎస్‌డీటీ రాజశేఖర్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే శింగనమల మండలం లోలూరు క్రాస్ వద్ద గురువారం సాయంత్రం శ్రీని వాసులు ఇంటిలో 33 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించి గోదాముకు తరలించారు. నిందితులపై కేసు నమోదుకు పోలీసులకు సిఫారసు చేసినట్లు విజిలెన్స్ సీఐ సాయిప్రసాద్ తెలిపారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో చోటు చేసుకున్న చోరీలకు సంబంధించి నిందితు లను అరెస్ట్ చేసినట్లు తాడిపత్రి సీఐ హమీద్‌ఖాన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. టీచర్స్ కాలనీ వద్ద అనుమానాస్పదంగా తచ్చా డుతున్న మైనర్లను అదుపులోకి తీసుకుని విచా రణ చేయడంతో చోరీల విషయం వెలుగు చూసిందన్నారు. దీంతో వారు అందించిన సమా చారంతో రూ.2.40 లక్షల నగదుతో పాటు 14 విద్యుత్ మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి బాలల పరివ ర్తన కేంద్రానికి తరలించారు.

రైల్వే ఆస్తుల పరిరక్షణే ధ్యేయం

- ఎఫ్ఆర్ఎస్ టెక్నాలజీతో నేరాలకు అడ్డుకట్ట
- ఖాళీగా ఉన్న ఆర్‌పీఎఫ్ పోస్టుల భర్తీకి చర్యలు
- విలేకరుల సమావేశంలో ఆర్‌పీఎఫ్ ఐజీ అరోమసింగ్ ఠాకూర్



మాట్లాడుతున్న అరోమసింగ్ ఠాకూర్ (చిత్రంలో) డివిజనల్ కమిషర్ మురళీకృష్ణ

గుంతకల్లు: రైల్వే ఆస్తులు, ప్రయాణికుల పరిర క్షణే ధ్యేయంగా ఆర్‌పీఎఫ్ పనిచేస్తోందని దక్షిణ మధ్య రైల్వే ఆర్‌పీఎఫ్ ఐజీ అరోమసింగ్ ఠాకూర్ స్పష్టం చేశారు. తొలిసారిగా గుంతకల్లు డివిజన్ పర్యటనకు వచ్చిన ఆమె ఆర్‌పీఎఫ్ డివిజనల్ కమిషనర్ మురళీకృష్ణ, ఇతర అధికారులతో కలసి గురువారం స్థానిక డీఆర్ఎం కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆధునిక సాంకేతిక వ్యవస్థను అంది పుచ్చుకుని రైల్వే ఆస్తులు, ప్రయాణికుల రక్షణకు పెద్ద పీట వేసినట్లు వివరించారు. జోనల్ పరి ధిలో ఎక్కువ రద్దీ ఉన్న హైదరాబాద్, సికింద్రా బాద్, తిరుపతి రైల్వే స్టేషన్లలో సీసీ కెమెరాలను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగం గానే సరికొత్త సాఫ్ట్‌వేర్ (ఎఫ్ఆర్ఎస్)ను అందు బాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దీని ఆధారంగా రైల్వే స్టేషన్లు, పరిసరాల్లో పాత నేర స్తుల కదలికలను చాలా సులువుగా గుర్తు పట్టవ చ్చునన్నారు. గుంతకల్లు డివిజన్ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న దాదాపు 200 ఆర్‌పీఎఫ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గుం తకల్లు, తిరుపతి, రాయచూర్, ధర్మవరం పట్ట ణాల్లో ఆర్‌పీఎఫ్ బ్యారెక్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అనంతరం న్యూ మీటింగ్ చాంబర్ ఆర్‌పీఎఫ్‌ల పనితీరుపై డివిజన్ పరిధిలోని సీఐలు, ఇతర అధికారులతో సమీక్షిం చారు. అంతకు ముందు రైల్వేక్లబ్‌లో ఆర్‌పీఎఫ్ సమ్మేళనం ఏర్పాటు చేసి, ఉద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నెట్టికంటి సన్నిధిలో ప్రత్యేక పూజలు

కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాల యాన్ని ఆర్‌పీఎఫ్ ఐజీ అరోమసింగ్ ఠాకూర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఆమెకు అర్చకులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజాలు నిర్వహించి, స్వామి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

సమన్వయంతో పని చేయండి

జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ సమన్వయంతో పనిచేస్తూ రైలు ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలని ఆర్ పీఎఫ్ ఐజీ అరోమాసింగ్ ఠాకూర్ సూచించారు. గురువారం రాత్రి ఆమె జీఆర్‌పీ ఎస్పీ కార్యాల యాన్ని సందర్శించారు. రైళ్లలో నేరాల నియంత్ర ణపై జీఆర్‌పీ ఎస్పీ చౌడేశ్వరితో చర్చించారు.

రేపు రాచపాలెం పుస్తకాల ఆవిష్కరణ

అనంతపురం కల్చరల్: ప్రసిద్ధ సాహితీ విమర్శ కులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ రాచపాలెం చంద్రశేఖరెడ్డి ఐదు దశాబ్దాల సాహితీ జీవనంపై వచ్చిన ప్రత్యేక సంచిక ‘విమర్శా పునర్నవం’ గ్రంథావిష్కరణ శనివారం జరుగనుం ది. అనంతపురంలోని కొత్తూరు ప్రభుత్వ కళా శాలలో ఈ నెల 14న ఉదయం 9.30 గంటలకు పుస్తకావిష్కరణ ఉంటుంది. అలాగే సాహిత్య విమర్శ గ్రంథాలు, మన వవలలు, మన కథానికలు పుస్తకాలనూ ప్రముఖులు ఆవిష్కరించనున్నారు. అనంతరం రెండు వేర్వేరు విభాగాల్లో జరిగే సాహితీ సమావేశాలకు అభ్యుదయ రచయితల సం ఘం జాతీయ నాయకులు పెనుగొండ లక్ష్మీనారా యణ, వల్లూరి శివప్రసాద్, రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ రాచపాలెం పిలుపునిచ్చారు.

పాముకాటుతో రైతు మృతి

శింగనమల: మండలంలోని ఏకుల నాగేపల్లికి చెం దిన రైతు మల్లికార్జునరెడ్డి(46) పాముకాటుతో మృ తి చెందాడు. తాను సాగు చేసిన బెండ తోటలో గురువారం ఉదయం పనుల్లో నిమగ్నమై ఉన్న ప్పుడు పాము కాటు వేసింది. కుటుంబ సభ్యులు వెంటనే అనంతపురంలోని జీజీహెచ్‌కు తీసుకె ళ్లారు. చికిత్సకు స్పందించకఆయన మృతి చెం దాడు. ఘటనపై శింగనమల పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కాగా, మల్లికార్జు నరెడ్డికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.

మతిస్థిమితం లేని వృద్ధుడి మృతి



మృతుడు హనుమంతప్ప

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని పాపం పల్లి–మోరేపల్లి గ్రామాల మధ్య మతి స్థిమితం లేని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి నట్లు పోలీసులు తెలిపారు. మృతుడిని వజ్రకరూరు మండలం కమలపాడు గ్రామానికి చెందిన హను మంతప్ప (76)గా గుర్తించారు. మూడు రోజుల క్రితం కళ్యాణదుర్గం మండలం అంకంపల్లిలో జరి గిన మారెమ్మ జాతరకు వచ్చిన ఆయన... ఆ తర్వాత సొంతూరికి వెళ్లకుండా అక్కడే ఉండిపో యాడు. ఈ నేపథ్యంలోనే మతిభ్రమించినట్లుగా వ్యవహరిస్తూ రోడ్డు పక్కనే తోటల్లో తిరుగాడే వాడు. పాపంపల్లి – మోరేపల్లి గ్రామాల మధ్య ఉన్న పొలాల్లో గురువారం ఉదయం మృతదేహమై స్థానికులకు కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేశారు.

కళ్యాణదుర్గంలో చోరీ



చోరీ జరిగిన ఇంటి వద్ద గుమికూడిన స్థానికులు

కళ్యాణదుర్గం: స్థానిక విద్యానగర్‌లో బుధవారం అర్థరాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు... బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటా పురం గ్రామానికి చెందిన గొల్ల బాబు కుటుంబం పదేళ్ల క్రితం కళ్యాణదుర్గానికి వచ్చి స్థిరపడింది. గొల్ల బాబు సొంతూళ్లో వ్యవసాయం చేసుకుంటూ కళ్యా ణదుర్గంలో డిష్ కనెక్షన్లు ఇస్తూ జీవనం సాగిస్తు న్నాడు. ఇటీవల తన పొలంలో మామిడి మొక్కలు నాటాలని భావించిన ఆయన.. అందుకు అవసర మైన రూ.3 లక్షలను ఇంట్లోనే వివిధ ప్రదేశాల్లో భద్రపరిచాడు. బుధవారం రాత్రి ఉక్కపోతగా ఉండ డంతో కుటుంబ సభ్యులతో కలసి మిద్దెపై నిద్రపో యారు. గురువారం తెల్లవారుజామున కిందికి వచ్చారు. అప్పటికే ఇంటికి వేసిన తాళం బద్ద లుగొట్టి ఉండడంతో లోపలకు వెళ్లి పరిశీలించారు. బీరువాను ధ్వంసం చేసి, అందులో ఉన్న రూ.1.70 లక్షలను అపహరించుకెళ్లినట్లుగా గుర్తించారు. మిగిలిన ప్రాంతాల్లో దాచిన డబ్బు అలాగే ఉంది. విషయం తెలుసుకున్న సీఐ తేజోమూర్తి, ఎస్ఐ నాగ మధు అక్కడకు చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం ను రంగంలో దించి నిందితుల ఆధారాలు సేకరిం చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.


స్వయం ఉపాధితోనే భవిత పదిలం



కార్యక్రమంలో పాల్గొన్న కెనరా బ్యాంక్ డీజీఎం రాంప్రసాదరెడ్డి, రూడ్‌సెట్ డైరెక్టర్ విజయలక్ష్మి

అనంతపురం: ఉద్యోగం చేయడం కంటే పది మందికి ఉపాధి కల్పించే దిశగా ప్రతి ఒక్కరికీ వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న రూడ్‌సెట్ పనితీరు అభినందనీయమని కెనరా బ్యాంక్ డీజీఎం రాంప్రసాదరెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి రూడ్‌సెట్ అడ్వైయిజరీ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి, మాట్లా డారు. నిరుద్యోగ యువతకు ఉచితంగా నాణ్యమైన శిక్షణతో పాటు వసతి సౌకర్యం కల్పిస్తున్న రూడ్‌సెట్ సేవలను కొనియాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు జీవితంలో నిలదొక్కుకునేలా అనుక్షణం పర్యవేక్షిస్తున్న తీరును అభినందించారు. ఈ మూడు నెలల్లో నిర్దేశించిన అన్ని లక్ష్యాలను పూర్తి చేసినట్లు రూడ్‌సెట్ డైరెక్టర్ ఎస్.విజయలక్ష్మి తెలిపారు. రూడ్‌సెట్‌లో శిక్షణ పొంది రూ.10 లక్షల పెట్టుబడితో సొంతంగా టూ వీలర్ మెకానిక్ షాప్‌ను ఏర్పాటు చేసుకున్న మోహన్‌రెడ్డి, దాదాపీర్, అనూరాధ, షాహీ న్‌ను అభినందించారు. కార్యక్రమంలో నాబార్డు డీజీఎం అనూరాధ, ఉభయ జిల్లా ఎల్‌డీఎంలు సత్యరాజు, రమణకుమార్, డీఐసీ జీఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం



బెల్లం ఊటను పారబోస్తున్న సెబ్ పోలీసులు

బెళుగుప్ప: మండలంలోని తగ్గుపర్తి, బెళుగుప్ప గ్రామాల మధ్య ముళ్ల పొదల్లో మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నాటు సారా స్థావరా లపై గురువారం సెబ్ పోలీసులు దాడులు నిర్వహించారు. దాదాపు వెయ్యి లీటర్ల బెల్లం ఊటను ధ్వం సం చేశారు. మరో 8 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా కాస్తున్న గంగయ్య, మారెన్నపై కేసు నమోదు చేశారు. దాడుల్లో అనంతపురం ఇంటెలిజెన్స్ టీఎం, సెబ్ సీఐ నరసానాయుడు, కళ్యాణదుర్గం సెబ్ ఎస్ కృష్ణానాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రి ఇంజినీరింగ్ విద్యార్థుల శిక్షణ పూర్తి

గార్లదిన్నె: మండలంలోని దక్షిణ వ్యవసాయ క్షేత్ర యంత్రముల శిక్షణ, పరీక్షణ సంస్థలో మడకశిరలోని అగ్రి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులను ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బాలాజీ మురారీ నాందేడ్ అభినం దించి, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

26 నుంచి దూరవిద్య పరీక్షలు

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని దూరవిద్య డిగ్రీ, పీజీ పరీక్షలు ఈ నెల 26 నుంచి నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ ఎవా ల్యుయేషన్స్ ప్రొఫెసర్ జీవీ రమణ గురువారం తెలిపారు. అక్టోబర్ 26 నుంచి నవంబర్ 3 వరకు పీజీ మొదటి సెమిస్టర్, డిగ్రీ మొదటి, మూడో సెమిస్టర్ , నవంబర్ 1వ తేదీ వరకు పీజీ రెండో సెమిస్టర్, అక్టోబర్ 26 నుంచి అక్టోబర్ 31 వరకు పీజీ రెండో సంవత్సరం మూడో సెమిస్టర్ సప్లి మెంటరీ పరీక్షలు జరగనున్నాయి.

నేటి నుంచి టేబుల్ టెన్నిస్ పోటీలు

అనంతపురం: ఏపీ అంతర జిల్లాల టేబుల్ టెన్నిస్ , స్టేట్ చాంపియన్‌షి ప్-2023 పోటీలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మురళీధర్‌రావు తెలిపారు. అనంతపురం ఆర్డీటీ క్రీడా గ్రామంలో నిర్వహించే టేబుల్ టెన్నిస్ పోటీలు జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామ న్నారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభిస్తారన్నారు.

ఓపీ 8,379.. రెఫరల్ 586

- ‘జగనన్న ఆరోగ్య సురక్ష’కు వెల్లువలా జనం



కణేకల్లు మండలం రచ్చుమర్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మహిళలు

అనంతపురం మెడికల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ‘జగనన్న ఆరోగ్య సురక్ష’ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. గురు వారం జిల్లాలోని 28 ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. 8,379 మంది ఓపీ (అవుట్ పేషెంట్) సేవలు పొందారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య శాఖ సిబ్బంది ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇక.. వివిధ రకాల సమస్యలతో బాధపడు తున్న 586 మందిని జిల్లా ఆస్పత్రి, నెట్‌వర్క్ ఆస్ప త్రులకు స్పెషలిస్టు వైద్యులు రెఫర్ చేశారు. 1,969 మంది ‘వైఎస్సార్ కంటి వెలుగు’ కింద సేవలు పొందారు.

వైద్య శిబిరం పరిశీలన

అనంతపురం నగరంలోని 4వ రోడ్డు నేతాజీ స్కూ ల్‌లో నిర్వహించారు. వైద్య శిబిరాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి గురువారం పరిశీలిం చారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. డీఎంహెచ్ఓ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ గం గాధర్ రెడ్డి, తదితరులున్నారు.

నేడు 27 ప్రాంతాల్లో శిబిరాలు:

జిల్లాలోని 27 ప్రాంతాల్లో శుక్రవారం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. ఆలమూరు, పీ యాలేరు, ఎస్ గుండ్లపల్లి, గోవిం దవాడ, పిల్లాపల్లి, కేకే అగ్రహారం, కోటంక, వన్నెదొడ్డి, గొళ్లపల్లి, మానిరేవు, నూతిమడుగు, యర్రగుంట, ఉదిరిపికొండ, నిజవల్లి, నార్పల, సోమనపల్లి, విరుపాపురం, సూరేపల్లి, పాలచెర్ల, 74 ఉడేగాళం, లక్ష్మంపల్లి, దిగువపల్లి, ఉరవకొండ, వెంకటాంపల్లి, పాల్తూరు, రాయలచెరువు, కల్లూ రులో క్యాంపులు ఉంటాయన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక



స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

అనంతపురం: త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్‌జీ ఎఫ్ గేమ్స్‌లో పాల్గొనే జిల్లా క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ గురువారం నిర్వహించారు. స్విమ్మింగ్, వెయింట్ లిఫ్టింగ్ క్రీడాంశాల్లో చేపట్టిన ఎంపికల ప్రక్రియకు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరు కాగా, ప్రతిభ చాటిన వారిని రాష్ట్ర స్థాయి పోటీ లకు ఎంపిక చేశారు. స్విమ్మింగ్ అండర్ 14 బాలి కల విభాగంలో ప్రశాంతి, జస్వంత, జ్యోత్స్న, గీత, లలిత, బ్లెస్సీ, ఉపాసన, జాహ్నవి, శ్రీవాణి, నవిత, సరిత, ప్రియాంక, సిదార్, నిమ్రా, హరి ప్రియ, వెంకటలక్ష్మి, భవాని ఎంపికయ్యారు. బాలుర విభాగంలో జశ్విన్, బృందేశ్వరరావు, అభిషేక్ ఈశ్వరయ్య, పద్మ వెంకటరెడ్డి, కార్తీక్, సాయి, గురు చరణ్, రామ్ చరణ్, నాగవంశి, అరుణ్ కుమార్‌నాయక్, రేవంత్, బాలాజీ, చరణ్ కుమార్, సురేంద్ర, మధు చోటు దక్కించు కున్నారు. అండర్–17 బాలికల విభాగంలో వాణి సనప, ధరణి, దీపికా, కీర్తన ఇందు, హేమలత, పవిత్ర, పూజ, తేజస్విణి, మంజుల, చందన, రేఖ, రక్షిత, ప్రమీల ఎంపిక కాగా, బాలురు విభాగంలో ఆది, జయంత్, కుమార్, రామ్ చరణ్, హరి, కిశోర్, కృష్ణ, వేణుగోపాల్, విజయ సింహారెడ్డి, పవన్, చైతన్య, రుషి, కృష్ణ కార్తీక్, సాయి తేజ, సంతోష్, లోకేష్, జగదీష్, సోహెల్, ప్రశాంత్, వరుణ్ కుమార్ చోటు దక్కిం చుకున్నారు. వెయిట్ లిఫ్టింగ్ అండర్–17 బాలుర విభాగంలో అవినాష్, అమర్, హేమం త్, రామ్ చరణ్, చరణ్ కుమార్, తేజ, గణేష్ రెడ్డి, సుభాష్, అజయ్, ఇమ్రాన్ వలి, బాలికల విభాగంలో రమాదేవి, ప్రవసి, పూజ, అజయ్, స్రవంతి, లక్ష్మి, ప్రతిమ, అలేఖ్య ఎంపికయ్యారు.

బైక్ చోరీ కేసుల్లో ఇద్దరికి జైలు శిక్ష

అనంతపురం: ద్విచక్ర వాహనాలు అపహరించుకె ళ్లిన అంశానికి సంబంధించిన కేసుల్లో ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ అనంతపురం స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి సుజన్‌కుమార్ తీర్పు వెలువరించారు. ఈ ఏడాది అరంభంలో అనంతపురం మూడో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఆరు బైక్‌లను అపహరిం చుకెళ్లిన కేసులో పక్కా ఆధారాలతో పోలీసులకు గార్లదిన్నె మండలం పెనకచర్ల గ్రామానికి చెందిన సద్దాం హుస్సేన్, రాజశేఖర్ పట్టుబడ్డారు. ఈ కేసు దర్యాప్తును ఎస్ఐ వలీబాషు పూర్తి చేసి నివేదికను న్యాయమూర్తికి సమర్పించారు. ప్రాసిక్యూషన్ తర పున ఏపీపీ దుర్గాదేవి వాదనలు వినిపించారు. అన్ని కోణాల్లో విచారిం చిన అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయిలకు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూఇర్త సుజన్ కుమార్ తీర్పు వెలువ రించారు.

క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు తలుపూరు విద్యార్థినులు


విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు: మండలంలోని తలుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ జగదీష్ తెలిపారు. గురువారం విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు గంగా భవాని, ఉపాధ్యాయులు అభినందించారు. పీడీ మాట్లాడుతూ ఈ నెల 11న జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థినులు లిఖిత రెడ్డి 400 మీ, 200 మీటర్ల పరుగు పందెంలో మెదటి స్థానం లో నిలిచింది. దివ్యశ్రీ 600 మీటర్ల పరుగు పందెంలో మెదటి స్థానంలో, వై.దివ్యశ్రీ 400 మీటర్లు పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు.

బాలయోగి ఆశ్రమంలో దసరా ఉత్సవాలు


పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు

అనంతపురం కల్చరల్: దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాలను శివబాలయోగి ఆశ్రమంలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు అరవింద్, ఉపాధ్యక్షులు రత్నగిరి దేవరాజ్ అన్నారు. గురువారం ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆశ్రమ ప్రతినిధులు దసరా ఉత్సవాల పుస్తకాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 28 వరకు ఉత్సవాలు ప్రత్యేకంగా సాగుతాయన్నారు.

సహ చట్టంపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న సమాచార హక్కు పరిరక్షణ సంఘం నాయకులు

అనంతపురం కల్చరల్: సామాన్యుడికి బ్రహ్మాస్త్రంలా ఉండే సహ చట్టంపై అవగాహన అవసరమని సమాచార హక్కు పరిరక్షణ సంఘం నాయకులు అన్నారు. గురువారం సహ చట్టం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కళాశాల అధ్యాపకుడు రామాంజనేయులు అధ్యక్షత వహించారు. సంఘం నాయకులు హొన్నూరప్ప, కంబదూరు నబీరసూల్, హుస్సేను పీరా హాజరయ్యారు. అనంతరం సమాచార హక్కు చట్టం పుస్తకాలు అందజేశారు.

నేడు విద్యుత్ అంతరాయం

అనంతపురం టౌన్: నగరంలో 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని డీఈఈ నాగేంద్ర గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. డీ-3 సెక్షన్ పరిధిలోని రామ్‌నగర్, మారుతీనగర్, కోవూరు నగర్, జన్మభూమి రోడ్డు, మంగళవారి కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అనంతపురం క్రైం: నగరంలోని ఆరో రోడ్డుకు చెందిన అరవకూరు మహమ్మద్ రఫీ (48) సర్వజనాస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. మహమ్మద్ రఫీ పురుగుల మందు తాగడంతో బుధవారం తెల్లవారు జామున చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రిలో చేర్చారు. త్రీటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి


పౌర సరఫరాల సంస్థ అసిస్టెంట్ మేనేజర్ వెంకటరామిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్: మండల లెవల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్లలో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని పౌర సరఫరాల సంస్థ అసిస్టెంట్ మేనేజర్ వెంకట రామిరెడ్డికి హమాలీ సంఘం నాయకులు విన్నవించారు. గురువారం సంస్థ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్‌ను సంఘం గౌరవాధ్యక్షుడు ఆర్వీనాయుడు, నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్లలో పని చేస్తున్న హమాలీలకు ప్రతి నెలా 10వ తేదీ నుంచి 15వ తేదీలోపు వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి నారాయణస్వామి, నాయకులు సుబాన్, నారాయణస్వామి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



అలమూరు లే ఔట్


జగనన్న కాలనీలో పూర్తయిన గృహం

ఆనందం అనుగృహమాయెనె

గత టీడీపీ ప్రభుత్వ పాలనలో పేదలు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా సొంతింటి కల సాకారం కాలేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదోడి మోములో చిరునవ్వు చూడాలని 'నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు' పథకం ద్వారా జగనన్న హౌసింగ్ స్కీం కింద పేదలందరికీ పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేశారు. అర్హత ఉంటే చాలు.. అధికారులు, వలంటీర్లు పేదల ఇళ్లవద్దకు వెళ్లి ఇళ్ల పట్టాలు అందించి, ఇళ్లు మంజూరు చేశారు. పల్లె, పట్టణం.. ఇలా ఎక్కడ చూసినా ఊళ్లకు ఊళ్లే నిర్మిస్తున్నారు. అనంతపురంలోని అలమూరు లేఔట్‌లో వేలాది ఇళ్లు నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొన్ని పూర్తికాగా, మరికొన్ని రంగులు వేస్తున్నారు. కాలనీలో విద్యుత్, నీటి సౌకర్యం కూడా కల్పించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం:


అలమూరు లే ఔట్‌లో తుదిదశకు చేరుకున్న ఇళ్లు


ఇంటికి రంగులు వేస్తున్న దృశ్యం


కాలనీలో నీళ్ల ట్యాంకులు, విద్యుత్ సౌకర్యాలు కల్పించిన దృశ్యం


జగనన్న కాలనీలో అందంగా ఇల్లు నిర్మించుకున్న బాషా


అలమూరు లేఅవుట్‌ను పరిశీలిస్తున్న అదనపు కమిషనర్ రమణారెడ్డి

35 సామూహిక గృహ ప్రవేశాలు


గృహప్రవేశాల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రాప్తాడురూరల్: వారంతా ఎన్నాళ్ల నుంచో ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. ఎట్టకేలకు నూతన గృహ ప్రవేశాలు చేయడంతో ఆనందంలో మునిగిపోయారు. గురువారం అనంతపురం రూరల్ మండలం కందుకూరు జగనన్న లేఔట్‌లో 35 సామూహిక గృహ ప్రవేశాలు జరిగాయి. ప్రతి ఇంటినీ అందంగా ముస్తాబు చేశారు. కొబ్బరి పట్టలు, మామిడి తోరణాలు కట్టి పండుగలా చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున, ఎంపీడీఓ పుల్లయ్య, హౌసింగ్ డీఈ రామమూర్తి, సర్పంచ్ ప్రశాంత్‌కుమార్, ఉప సర్పంచ్ కేపీ ఓబులేసు, ఎంపీటీసీ సభ్యులు రాగే రేవతిపెద్దప్ప, నాయకులు లింగమయ్య, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

అనంతపురం కార్పొరేషన్: ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్‌ను అదనపు కమిషనర్ రమణారెడ్డి ఆదేశించారు. గురువారం ఆలమూరు లే అవుట్‌ను ఆయన పరిశీలించారు. నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలను తప్పక పాటించాలన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఎన్ని ఇళ్లు ఉన్నాయి.. వాటి పురోగతిపై ఆరాతీశారు.

ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం

అనంతపురం కార్పొరేషన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శమని మేయర్ వసీం పేర్కొన్నారు. గురువారం నగరంలోని 4వ రోడ్డు నేతాజీ స్కూల్‌లో జరిగిన వైద్య శిబిరాన్ని డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం 29వ డివిజన్‌లో జరిగిన ఇంటింటా సర్వేను మేయర్ పరిశీలించారు. అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ గంగాధర్ రెడ్డి, కార్పొరేటర్లు రాజేశ్వరి, ఇసాక్, రహంతుల్లా, అనిల్‌కుమార్ రెడ్డి, సైఫుల్లాబేగ్, నాయకులు దాదు, చంద్ర, జాన్ వెస్లీ, జావిద్ తదితరులు పాల్గొన్నారు.


నగరంలోని నేతాజీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

292 మందికి వైద్య పరీక్షలు

రాప్తాడు: మండలంలోని పాలచెర్లలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వైద్యాధికారి శివకృష్ణ , ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపుల హేమావతి గురువారం ప్రారంభించారు. దాదాపుగా 292 మందికి వైద్య పరీక్షలు చేశారు. 11 మందిని శస్త్ర చికిత్సల కోసం అనంతపురానికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్, ఈఓఆర్డీ నరసింహా రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరత్న, ఎంపీటీసీ సభ్యురాలు చాగంటి లక్ష్మీదేవి, బీసీ సెల్ నాయకుడు పసుపుల ఆది, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ మండల కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, బుక్కచెర్ల సొసైటీ అధ్యక్షుడు కుర్లపల్లప్ప, వైఎస్సార్ సీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బండి శ్రీనివాసులు, ఓబిరెడ్డి పాల్గొన్నారు.

298 మందికి వైద్యపరీక్షలు

ఆత్మకూరు: మండలంలోని బి.యాలేరు గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 298 మందికి వైద్య పరీక్షలు చేయగా, అందులో 15 మందిని రెఫర్ చేశారు. 54 మందికి కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రఘునాథ్‌రెడ్డి, తహసీల్దార్ షర్మిల, ఎంపీపీ హేమలత, ఎంపీడీఓ రఘునాథ్, డాక్టర్ దయాకర్ , సర్పంచ్ రేణుకమ్మ, ఎంపీటీసీ లక్ష్మీదేవి, కన్వీనర్ లక్ష్మీనరసింహులు, జేసీఎస్ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బాలపోతన్న, వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు అతిక్ రెడ్డి, పెద్దన్న, ఈశ్వరరెడ్డి, ఎర్రిస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు. నేడు పి.యాలేరులో... మండలంలోని పి.యాలేరు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రఘునాథ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

పశుశాఖ మినిస్టీరియల్ అసోసియేషన్ ఏకగ్రీవం

అనంతపురం అగ్రికల్చర్: పశుసంవర్ధకశాఖ మినిస్టీరియల్ సర్వీసెస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలుగా సీనియర్ అసిస్టెంట్ బి.సుశీల ఎన్నికయ్యారు. గురువారం స్థానిక జేడీఏ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కమిటీ నాయకులు కృష్ణారావు, కెన్యాన్, సూపరింటిండెంట్ శ్రీనివాసులు, కార్యాలయ మేనేజర్ మంజుల సమక్షంలో కమిటీని ఎంపిక చేశారు. అసోసియేషన్ అధ్యక్షురాలుగా బి.సుశీల, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మంజునాథ్, సెక్రటరీగా బి.గంగాధర్, కోశాధికారిగా వై.లింగమేష్, ఉపాధ్యక్షులుగా ఏ మారుతి, ఎం.శ్రీలత, వై.శివరామకిశోర్, జాయింట్ సెక్రటరీలుగా ఎం.రాజు. డి.దస్తగిరి, కె.రమేష్‌నాయక్, టి.జాహ్నవి, కార్యవర్గ సభ్యులుగా బి.రమాదేవి, వి.రంజిత్‌కుమార్, ఎస్.ఆల్ఫియాశేష్ట, బి.రవిచంద్ర, వీసీ రవిచంద్ర ఎన్నికయ్యారు.


ఏకగ్రీవమైన పశుశాఖ మినిస్టీరియల్ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులతో ఆ శాఖ సిబ్బంది

నేడు ఎమ్మెల్యే పర్యటన

చెన్నేకొత్తపల్లి: మండలంలోని ప్యాదిండిలో శుక్రవారం నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరు కానున్నట్లు ఎంపీడీఓ గంగావతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రామగిరి: మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతున్నట్లు సర్పంచ్ మీనుగ నాగరాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్య క్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు.

కోర్సు రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అడల్ట్ ఎడ్యుకేషన్ విభాగాన్ని రద్దు చేసే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో రిలేదీక్షలు ప్రారంభించారు. ఎస్ఎస్‌యూఐ జిల్లా నాయకులు మురళి, మంజునాథ్, ఐసా వర్సిటీ కార్యదర్శి రాజునాయక్, వైస్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు రజనీకాంత్, అంకన్న, కల్లప్ప, ఐసా రాష్ట్ర అధ్యక్షుడు వేమన, ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి, సుధీర్, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎంపిక


రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎంపికైన తోపుదుర్తి విద్యార్థినులు

ఆత్మకూరు: తోపుదుర్తి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు బ్లెస్సీ, ఉపాసిని రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలోని గిరీష్ స్విమ్మింగ్ పూల్‌లో గురువారం అండర్-14 విభాగంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. వీరిని పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం రఘురాములు, పీడీ శ్రీవాణి అభినందించారు.

పేద విద్యార్థికి ఎమ్మెల్యే చేయూత

అనంతపురం ఎడ్యుకేషన్: అనంతపురం రూరల్ మండలం పూలకుంటకు చెందిన పేద విద్యార్థి సాయిప్రకాష్‌కు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేయూతనందించారు. సాయిప్రకాష్ తల్లిదండ్రులు ఉమాదేవి, ఫక్కీరప్ప కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల గ్రామంలో పర్యటించిన సమయంలో ఎమ్మెల్యేకు వారు సమస్యను విన్నవించారు. గురువారం అనంతపురం ఆర్అండ్‌బీ అతిథిగృహంలో సాయిప్రకాష్ తల్లిదండ్రులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ల్యాప్‌టాప్ అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం, హిందూపురం పార్లమెంట్‌ల అధ్యక్షుడు మద్దిరెడ్డి నరేంద్రరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నరేష్ పాల్గొన్నారు.


విద్యార్థి తల్లిదండ్రులకు ల్యాప్‌టాప్ అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

వైద్యులు సమయపాలన పాటించాలి

అనంతపురం మెడికల్: వైద్యులు సమయపాలన పాటించాలని సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు సూచించారు. గురువారం సూపరింటెండెంట్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మధ్యాహ్న వేళల్లోనూ ఓపీ చూడాల్సిందేనన్నారు. ఇష్టారాజ్యంగా విధులు నిర్వర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఫార్మసీలో విద్యార్థులతో రోగులకు మందులిప్పించొద్దన్నారు. అనంతరం ఆస్పత్రిలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యం, తదితరులు ఉన్నారు.

మంచి ఆలోచనలతో మానసిక ఆరోగ్యం

మంచి ఆలోచనలతో మానసికంగా ఆరోగ్యం ఉంటారని ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరావు పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ వైద్య కళాశాలలో మానసిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్ వైద్యనాథ్, డాక్టర్ దుర్గ, డాక్టర్ శంకర్, డాక్టర్ ఉమామహేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో సిబ్బందితో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు

ఐదుకల్లును స్ఫూర్తిగా తీసుకోవాలి

రాప్తాడురూరల్: ఐదుకల్లు సదాశివన్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం సదాశివన్ వర్ధంతి కార్యక్రమాన్ని అనంతపురం రూరల్ మండలం సమతాగ్రాంలో నిర్వహించారు. సీపీఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. రామకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా స్కూలు విద్య వరకు మాత్రమే చదివారన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడై బాల్యంలోనే హరిజనోద్ధరణకు అహర్నిశలూ శ్రమించారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం హాస్టల్ ఏర్పాటు చేశారన్నారు. ఆయన స్థాపించిన హాస్టల్లో రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య కూడా చదువుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర దర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు పాల్యం నారాయణ స్వామి, చిరుతల మల్లికార్జున, ఐదకల్లు రవీంద్ర, డాక్టర్ భానుకిరణ్, సూర్యనారాయణ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఆదర్శ విద్యార్థినులు

కనగానపల్లి: రాష్ట్ర స్థాయిలో జరిగే స్విమ్మింగ్ పోటీలకు కనగానపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఎంపికై నట్లు పాఠశాల ప్రిన్సిపాల్, పీడీ మాధవరాజులు తెలిపారు. స్థానిక పాఠశాలలో గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగిన గిరీష్ స్విమ్మింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు. వీరిలో చందన, రేఖా, రక్షితా మొదటి మూడు స్థానాల్లో నిలచి బంగారు, వెండి, కాంస్య పతాకాలను సాధించారన్నారు.

20న వాక్ ఇన్ ఇంటర్వ్యూ

అనంతపురం మెడికల్: ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని ఎస్ఎన్‌సీయూలో ఖాళీగా ఉన్న సీనియర్ రెసిడెంట్ పోస్టు భర్తీకి ఈ నెల 20న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ ఉంటుందని సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు గురువారం సూపరింటెండెంట్ కార్యాలయ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తులు, పోస్టుల వివరాలను అనంతపురం https://ananthapuramu. ap.gov.in వెబ్‌సైట్‌లో చూసుకోవాలన్నారు.

బకాయిల గదిబండ

- పేరుకుపోయిన కొత్తూరు షాపింగ్ గదుల అద్దె బకాయి
- ఏళ్ల తరబడి చెల్లించని వ్యాపారులు

అనంతపురం కార్పొరేషన్: నగరపాలక సంస్థకు చెందిన కొత్తూరు దుకాణ సముదాయాల అద్దె బకాయి గుదిబండగా మారింది. కొందరు వ్యాపారులు కొన్నేళ్లుగా అద్దెలు చెల్లించకుండా మొండికేశారు. దీంతో నగరపాలక సంస్థ ఆదాయానికి గండిపడుతోంది. దుకాణదారులకు ప్రతి నెలా రూ.లక్షల్లో వ్యాపారాలు జరుగుతున్నా, అద్దె బకాయి చెల్లించకుండా జాప్యం చేస్తున్నారు. నగరపాలక సంస్థ రెవెన్యూ సిబ్బంది అద్దె వసూలుకు వెళ్తున్నా తమకేం పట్టదన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు.

కొత్తూరు షాపింగ్ కాంప్లెక్స్‌లో మొత్తం 210 షాపులు ఉన్నాయి. వాటిలో నాలుగు షాపులను రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించారు. ఇక మిగితా 206 షాపుల్లోనూ పూర్తిగా వ్యాపారాలు జరుగుతున్నాయి. ఈ షాపుల నుంచి ప్రతి నెలా రూ.25 లక్షల వరకు నగరపాలక సంస్థకు ఆదాయం రావాల్సి ఉంది. నగరం నడిబొడ్డున ఉండే ప్రాంతంలో రూ.లక్షల్లో వ్యాపారాలు చేస్తున్నా, సకాలంలో అద్దె చెల్లించలేదు. ఇప్పటి వరకు రూ.99,92,424 బకాయి ఉంది. ఇవే డబ్బులు సకాలంలో చెల్లిస్తే నగరాభివృద్ధికి ఉపయోగపడతాయి.

నోటీసులు జారీ చేసినా..

- కొత్తూరు నగరపాలక సంస్థకు చెందిన నాలుగు గదుల్లో ఓ చిట్ ఫండ్ సంస్థను ఓ వ్యక్తి నిర్వహిస్తున్నాడు. సదరు నిర్వాహకుడు కొన్నేళ్లుగా అద్దె చెల్లించడం మానేశాడు. అద్దె బకాయి రూ.లక్షల్లో పేరుకుపోయింది. నగరపాలక సంస్థ అధికారులు నోటీసులు జారీచేసినా బేఖాతరు చేస్తున్నాడు.
- అదే షాపింగ్ కాంప్లెక్స్‌లో ఓ స్టోర్స్ నిర్వాహకుడు రూ.లక్షల్లో బకాయి చెల్లించాల్సి ఉంది. కానీ అదిగో ఇస్తాం..ఇదిగో ఇస్తామని చెప్తూ కాలయాపన చేస్తున్నాడు. ఇలా పదుల సంఖ్యలో గదుల నిర్వాహకులు అద్దె చెల్లించడం లేదు.


మున్సిపల్ కాంప్లెక్స్

స్పెషల్ డ్రైవ్ చేపడతాం : నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ కొత్తూరు షాపింగ్ కాంప్లెక్స్‌లోని మొండిబకాయిదారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామన్నారు. తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అద్దె వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

న్యాయవాదుల సంక్షేమ స్టాంపు రుసుం పెంపు రద్దునకు వినతి

అనంతపురం: ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ పెంచిన రూ.20 సంక్షేమ స్టాంపును రద్దు చేయాలని అనంతపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోరారు. డిమాండ్ సాధనలో భాగంగా అనంతపురం కోర్టు ప్రాంగణం ఎదురుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 8వ రోజు గురువారమూ కొనసాగాయి. దీక్షలో కూర్చొన్న న్యాయవాదులు ప్రకాష్‌రెడ్డి, కేఎల్‌వీ ప్రసాద్, బీఎల్ నారాయణరెడ్డి, మహేష్, రమాదేవికి మద్దతుగా అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, వెంకటరాముడు, కె.శ్రీనివాసరెడ్డి, బడా నారాయణరెడ్డి నిలిచారు. ధర్మవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ... ఇతర రాష్ట్రాల్లో న్యాయవాదుల సంక్షేమ స్టాంప్ రూ.25 నుంచి రూ.30లు మాత్రమే ఉందన్నారు. కానీ ఏపీలో ఇప్పటికే న్యాయవాదలు సంక్షేమ స్టాంపు రూ.100లు అమలులో ఉండగా, తిరిగి ప్రతి పిటీషన్‌పై రూ.20 అదనంగా చెల్లించాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సబబు కాదన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహించుకోవాలని కోరారు.